Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 97 పేజీలు (Pages): 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 17 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# మోదీ విజయం భారత్ విజయం... అదే మన విజయం

**- 21వ శతాబ్దం నరేంద్ర మోదీదే - కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు - జీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపూ-భరోసా - త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్ సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు - బీహార్ లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన సీఎం - ప్రధాని మోదీతో కలిసి శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి - రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోదీ**

**కర్నూలు, (రాజధాని వార్తలు):** కేంద్రంలో రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్‌కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్టనేత అని కొనియాడారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21 వ శతాబ్దపు నేత అని సీఎం వ్యాఖ్యానించారు. ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవలోనే ఆయన





అంకితమై ఉన్నారని.. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమే**

ఒకే దేశం – ఒకే పన్ను – ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ (మిగతా 2వ పేజీలో)

# ప్రభుత్వ కొనసాగింపుతో ఏపి నెం.1 కావడం గ్యారంటీ

**- మోడీజీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ - జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి - ఆంధ్రప్రదేశ్‌కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం - డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు - కర్నూలు సూపర్ జిఎస్ టి - సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్**



**కర్నూలు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం – అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమోకి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రంలో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్‌లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్బర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# శిథిలమై...ప్రమాదకరంగా 'కాజ' వంతెన !.

**మంగళగిరి నియోజకవర్గం, (రాజధాని వార్తలు):** కాజ నుంచి నంబూరు వైపు వెళ్లే రోడ్డు మార్గంలో సుమారు ఐదారు దశాబ్దాల క్రితం గుంటూరు ఛానల్ పై కాజ వద్ద నిర్మించిన వంతెన శిథిలమై దాదాపు కూలిపోయే దశకు చేరుకుంది. ఈ మార్గంలో నిత్యం భారీ వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తుంటాయ్. టోల్ గేట్ ఫీజులు తప్పించు కునేందుకు అనేక వాహనాలు ఈరోడ్డులోనే తిరుగుతున్న ఫలితంగానూ వంతెన పాడైందని రైతులు వాపోయారు. వంతెనకు రెండు వైపుల రైలింగ్ ఐనా అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. అతి వేగంగా వెళ్లే వాహనాలు వంతెనపై నుంచి కాలువ లోకి దూసుకు పోయే ప్రమాదం పొంచి వుంది. శిథిలమైన వంతెన స్థానంలో కొత్త వంతెన విస్తరించి నిర్మించాలని గత ప్రభుత్వ హయంలో చేసిన



విజ్ఞప్తి కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వ మైనా ప్రత్యేక శ్రద్ధ చూపి వంతెన నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# భవానీ దీక్ష విరమణల షెడ్యూల్ ప్రకటించిన ఇంద్రకీలాద్రి దేవస్థానం



**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం 2026 నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మీ పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగు తున్నట్లు వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవు తాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెం బర్ 11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉం టాయని వివరించారు. ఐదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

# హైటెక్ సిటీతో హైదరాబాద్.. గూగుల్‌తో విశాఖ అభివృద్ధి


**అనంతపురం, (రాజధాని వార్తలు):** హైటెక్ సిటీతో నాడు హైదరాబాద్... గూగుల్‌తో నేడు విశాఖ అభివృద్ధి చెందుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు ఇదొక నిదర్శనమన్నారు. గురు వారం ఎమ్మెల్యే పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చి హైటెక్ సిటీగా రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం వైజాగ్‌కు గూగుల్ సంస్థను తీసుకొచ్చి మరోసారి తన ముందుచూపు, దార్శనికతను చాటుకున్నారన్నారు. ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రానున్న ఐదేళ్లలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టనుందన్నారు. తద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతిపెద్ద ఏఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు.

2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకు రావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి అభినం దనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేధ ఫలాలను చేరువ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమ న్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుందన్నారు. భావితరాల కోసం వీరు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయ న్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల సేవలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**- ప్రధాని వెంట చంద్రబాబు, పవన్ కళ్యాణ్ - స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన సేవలో పాల్గొన్న మోదీ - శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రం పరిశీలన**





**శ్రీశైలం, (రాజధాని వార్తలు):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గురువారం శ్రీశైలం పర్యటనకు విచ్చేశారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం అధికారులు, వేద పండితులు, జిల్లా అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. మొదటిగా స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసిన ప్రధాని మోదీ అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించిన తర్వాత ఆలయం బయట కాసేపు ధ్యానంలో గడిపారు. ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్ఛారణాల మధ్య మోదీకి, చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్‌కి ఆశీర్వచనం అందజేశారు. అమ్మవారి స్వామి వార్ల ప్రసాదాలను అలాగే చిత్రపటాన్ని మోదీకి ఆలయ అధికారులు అందించారు. మోదీకి గౌరవపూర్వకంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా శ్రీశైల ఆలయ కళా రూపాన్ని మోదీకి ప్రదానం చేశారు. ప్రధానమంత్రికి ఆలయ విశేషాలను అధికారులు తెలియచేశారు. సుమారు గంట సేపు ప్రధాని ఆలయంలో గడిపారు. శ్రీ శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రానికి ప్రధాని మోదీ శ్రీశైలంలోనే ఉన్న ఛత్రపతి శ్రీ శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రాన్ని



శ్రీశైలం పర్యటనలో ప్రధాని మోదీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా సందర్శించారు. కేంద్రంలోని గోడలపై ఉన్న శివాజీ జీవిత విశేషాలు తెలియజేసే చిత్రాలను ఆసక్తిగా మోదీ పరిశీలించారు. కేంద్రంలో ఉన్న అతి పెద్ద శివాజీ చిత్రానికి మోదీ నమస్కరించారు. దర్బార్ హాలు, ధ్యాన మందిరాల ప్రాముఖ్యతను అధికారులు మోదీకి వివరించారు. ధ్యాన మందిరంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి పూలను సమర్పించి నమస్కరించారు. కేంద్రం నిర్వహణ వివరాలను తెలుసుకొని నిర్వాహకులను అభినందించారు.

# ప్రసిద్ధ కవి కరీముల్లాకు అబ్దుల్ కలాం సేవా పురస్కారం



**మాచర్ల, (రాజధాని వార్తలు):** 15.10.2025 న మాచర్ల వివియన్ గార్డెన్స్‌లో వినుకొండ పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సభలో అబ్దుల్ కలాం సేవా పురస్కారం ప్రదానం చేశారు. అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు పాషావలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మద్రాసు యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి, ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్ చేతుల మీదుగా కరీముల్లాను ఘనంగా సత్కరించారు. ఇప్పటివరకు ఇరువై ఆరు పుస్తకాలు రాసిన కరీముల్లా కవిగా వినుకొండ వాడైనా కవిత్వపరంగా ప్రపంచం వాడని పలువురు సాహితీవేత్తలచే కొనియాడ బడ్డారు. ఆయన రాసిన పుస్తకాలు పలు విశ్వవిద్యాలయాలలో ఎంఏ తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ఉన్నాయి. కరీముల్లా కవిత్వం ఆంగ్లం, కన్నడ, హిందీ, ఒరియా, ఉర్దూ భాషల్లో అనువదించబడి విఖ్యాతి పొందాయి. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు కరీముల్లా జీవితం మరియు కవిత్వంపై అందుగులపాటి శ్రీనివాసరావు అనే పరిశోధకుడు పిహెచ్డీ చేశారు.. అలీఘర్ యూనివర్సిటీ, మైసూర్ యూనివర్సిటీ నందు పలువురు పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు కవులు, కళాకారులు కరీముల్లాను అభినందించారు.

# ఆసియా కప్ బేస్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఇండియా టీంకు సెలెక్ట్ అయిన క్రీడాకారులు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అక్టోబర్ 26 నుంచి నవంబర్ 2వ వరకు చైనా దేశంలోని గ్వాలిలో జరిగే 5వ బిఎఫ్ఏ ఉమెన్స్ బేస్బాల్ ఆసియ కప్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఇండియా టీంకు ఆంధ్ర ప్రదేశ్‌లోని నెల్లూరుకు చెందిన పల్లికొండ హేమలత మరియు కడిమి హర్షితలు సెలెక్ట్ అయ్యారు. సెప్టెంబర్ 16 మరియు 17 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో జరిగిన ఆసియాకప్ విమెన్ బేస్బాల్ ట్రయల్స్‌తో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ఇండియా టీంకు ఎంపికయ్యారు. ఈ ఎంపికలు అమెచ్యూర్ బేస్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సెలెక్షన్ ట్రయల్స్‌కు ABFI సెక్రెటరీ జనరల్ తో పాటు ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు మరియు నేషనల్ లెవెల్ సెలెక్టర్లు ఆధ్వర్యంలో జరిగాయి. 2025 వ సంవత్సరము ఏప్రిల్ నెలలో థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్‌లో జరిగిన ఆసియాకు విమెన్ బేస్బాల్ క్వాలిఫైర్ టోర్నమెంట్‌లో ఇండియా టీమ్ సిల్వర్ మెడల్ సాధించి ఆసియ కప్ కి క్వాలిఫై అయ్యింది...ఆసియ కప్ బేస్బాల్ ఉమెన్స్ టోర్నమెంట్‌లో 10 దేశాలు పాల్గొంటున్నాయి. 1.జపాన్, 2.కొరియా 3.చైనా 4.ఫిలిప్పీన్స్ 5. హాంగ్‌కాంగ్ 6. పాకిస్తాన్ 7. థాయిలాండ్ 8. ఇండియా 9.ఇండోనేసియా మరియు 10.చైనీస్ తైపీ దేశాలు పాల్గొంటున్నాయి. ఈ పోటీలు బేస్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఆసియా వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ప్రస్తుతం ఇండియా టీం ప్లేయర్స్‌కు పంజాబ్



రాష్ట్రంలోని లూథియానాలో కోచింగ్ క్యాంప్ జరుగుతుంది. గతంలో థాయిలాండ్‌లో జరిగిన క్వాలిఫైర్ టోర్నమెంట్‌లో ఇండియా టీం సిల్వర్ మెడల్ సాధించిన ఇండియా టీంకు కోచ్‌గా వ్యవహరించిన మల్లికార్జునరెడ్డి...మరల ఆసియా కప్ లో పాల్గొనే ఇండియా విమెన్ టీంకు కోచ్‌గా వ్యవహరించనున్నారు.

# అనంతపురం జిల్లా గ్రామీణ విలేఖరులకు ఈ నెల 17,18 తేదీల్లో పునశ్చరణ తరగతులు

**విజయవాడ, (రాజధాని వార్తలు):** సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా 'రాయదుర్గం'లో ఈ తరగతులు ఈ నెల 17,18 తేదీల్లో చేపట్టేందుకు అన్ని యేర్పాట్లు పూర్తిచేశామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఈ తరగతులను ప్రారంభిస్తారని, ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలి రోజు ఉదయం ఆంధ్ర జ్యోతి అనంతపురం ఎడిషన్ ఇంఛార్జి శ్రీ విజయభాస్కర్ గ్రామీణ రిపోర్టింగ్ లో మెళుకువలు, విలేఖరుల నుంచి డెస్క్ ఏమి కోరుకంటుంది అనే అంశాల పై ప్రసంగిస్తారు. మధ్యాహ్నం తరగతుల్లో హైదరాబాద్‌కు చెందిన ఇంగ్లీష్, విదేశీ భాషల యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి డా. కె. రాజారాం "డెవలప్ మెంట్ జర్నలిజం" పై ప్రసంగిస్తారు. అనంతరం "కృత్రిమ మేధ" (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) అంశం పై సీనియర్ జర్నలిస్ట్ శ్రీ విజయకుమార్ కుర్రా ప్రసంగిస్తారు. రెండవరోజు "క్రైమ్ రిపోర్టింగ్" పై ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ శ్రీ శ్రీశైలం రమేష్ ప్రసంగిస్తారు.

అనంతరం సీనియర్ జర్నలిస్ట్ ఏ.రాఘవ శర్మ "పత్రికా భాష" అంశం పై ప్రసంగిస్తారు. అనంతరం 99టి.వి. చీఫ్ ఎడిటర్ శ్రీతోట భావన్నారాయణ "గ్రామీణ వార్తలు - ఎలెక్ట్రానిక్ మీడియా" అంశం పై ప్రసంగి స్తారు. పునశ్చరణ తరగతుల ముగింపు ఉత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొంటారు.

# మోదీ విజయం భారత్ విజయం... అదే మన విజయం

(మిగతా 2వ పేజీలో)

భరోసా ఉత్సవ్‌గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్‌గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు.

**స్వదేశీ మంత్రమే బ్రహ్మాస్త్రం**

ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారకమంత్రం అవుతుందని సీఎం అన్నారు. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్‌ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయాన్ని మరువలేం అన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోందని సీఎం చెప్పారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరో స్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వీటితో పాటు సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ రావడానికి కారణమైన ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్టు సీఎం వ్యాఖ్యానించారు.

**ఏపీలో రూ.13,429 కోట్ల కేంద్ర ప్రాజెక్టులు**

రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అలాగే ఇంకొన్నింటిని శంకుస్థాపనలు చేశారు. మరో రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. రూ.9,449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఇక రూ.2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు: విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు, ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు, కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ - రూ. 493 కోట్లు, పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు, సబ్బవరం-షీలాన గర్ జాతీయ రహదారి - రూ. 964 కోట్లు. ప్రారంభోత్సవాలు: రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు, కడప - నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు, కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు, గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి - రూ. 98 కోట్లు, కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు - రూ. 13 కోట్లు, పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు, నిమ్మకూరులోని బిఇఎల్‌లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ. 362 కోట్లు, చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్- రూ. 200 కోట్లు. జాతికి అంకితం: కొత్తవలస - కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు - రూ. 546 కోట్లు, శ్రీకాకుళం-అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ. 1730 కోట్లు. శ్రీశైల మల్లిఖార్జునుడ్ని దర్శించిన ప్రధాని, సీఎం కర్నూలు విమానాశ్రయం నుంచి శ్రీశైల క్షేత్రానికి హెలికాప్టర్‌లో వెళ్లిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శక్తిపీఠంలోని భ్రమరాంబ అమ్మవారిని దర్శించి.. వేదపండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. శ్రీశైలం లోని శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లిన ప్రధాని మోదీ సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. స్ఫూర్తి కేంద్రంలోని దర్బార్ హాల్, ధాన్య మందిరాన్ని ప్రధాని సందర్శించారు.

# డీకే బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా 'స్వచ్ఛోత్సవ్'

**- సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం 'స్వచ్ఛోత్సవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నెల్లూరులోని డీకే బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు, బోధన సిబ్బందికి అవగాహన కల్పించారు. సదస్సులో నెల్లూరు క్షేత్ర ప్రచార సహాయకులు పి.హరికృష్ణ మాట్లాడుతూ, దేశంలోని ప్రతి ఒక్కరిని పరిశుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, 'పరిశుభ్రతే సేవ' అనే సందేశాన్ని ఇవ్వడమే స్వచ్ఛతా హి సేవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచి, అనారోగ్యం బారిన పడకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటూ ఆర్థికంగా ఎదిగి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో 2047 కల్లా అగ్రస్థానంలో ఉంచాలనే సంకల్పంతో వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలని ఆయన కోరారు. డీకే బాలికలా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ, కళాశా లను పరిశుభ్రంగా ఉంచడానికి ఉపాధ్యాయులు, విద్యార్థినులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్లాస్టిక్ రహిత కళాశాలగా మార్చడం లో ముందడుగు వేస్తున్నారని అభినందించారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు కళాశాల ఆవరణలో మొక్కలు పెంచుతున్నారని తెలిపారు. అలానే స్వచ్ఛతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అందరూ స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మేర యువ భారత్ డి.వై.ఓ ఎ.మహేంద్ర రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కొండయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ప్రసన్న, భారతి, శివయ్య, తులసి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మొదటిసారిగా ప్యాలియేటివ్ కేర్‌లో పీజీ డిగ్రీ

**- విశాఖలోని హెూమీబాబా క్యాన్సర్ సెంటర్‌కు అనుమతి**

**అమరావతి, (రాజధాని వార్తలు):** దీర్ఘకాలిక చికిత్సతో పాటు రోగికి బాగా నొప్పి కలిగించే వ్యాధులు సంక్రమించినప్పుడు అటువంటి రోగులకు కలిగే తీవ్రమైన నొప్పి నుంచి ఉపశమనం కల్పించడం చాలా అవసరమవుతుంది.

ఆ నొప్పిని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానాన్ని ఉపశమన సంరక్షణ(ప్యాలియేటివ్ కేర్) అంటారు. ప్రత్యేక చికిత్సా విధానం మరియు నైపుణ్యతలతో కూడిన ఈ చికిత్సకు సంబంధించి పీజీ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి విశాఖపట్నంలోని హెూమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి మరియు చికిత్సా కేంద్రానికి వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. దీంతో రాష్ట్రంలో మొదటిసారిగా ఈ పీజీ కోర్సు ప్రారంభంకానుంది. 4 పీజీ సీట్లలో ప్రవేశాలు జరుగుతాయి. ఉపశమన చికిత్స క్యాన్సర్ వంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించినప్పుడు రోగులు విపరీతమైన నొప్పితో బాధపడడం వల్ల వారి జీవన నాణ్యత తగ్గిపోతుంది. అటువంటి నొప్పి నుండి ఉపశమనం కల్పించి రోగుల జీవన నాణ్యతను పెంచేందుకు తగిన మందుల వినియోగం, మానసిక సలహాలు, కుటుంబ సభ్యుల సహాయం, ఫిజియోథెరపీ ఉపయోగపడతాయి. నొప్పి తరంగాలు (సిగ్నల్స్) ప్రసరించకుండా చేయడం కూడా ఈ ఉపశమన సంరక్షణలో అంతర్భాగం. ఉపశమన సంరక్షణలో అందుబాటులోకొస్తున్న ఆధునిక సమగ్ర చికిత్సా విధానాలను పీజీ కోర్సు ద్వారా విస్తరింపచేయడానికి ముందుకొచ్చిన హెూమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి మరియు చికిత్సా కేంద్ర నిర్వాహకులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు. కొద్ది నెలల క్రితం గైనికాలజికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ మరియు మెడికల్ అంకాలజీల్లో నాలుగేసి సీట్లతో సూపర్ స్పెషాలిటీ విద్యను ప్రవేశపెట్టడానికి హెూమీ బాబా ఆసుపత్రికి మంత్రి అనుమతించారు.

# యూరియా కొరత లేదు - అదంతా ప్రతిపక్షాల దుష్ప్రచారం మాత్రమే

**- ప్రతి ఎకరాకు 3 బస్తాల యూరియా అందిస్తాం - యూరియా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవు - ప్రకృతి వ్యవసాయంపై అధికారులు రైతులకు అవగాహన కలిగించాలి - గూగుల్ క్లౌడ్ విశాఖకు రావడం సిఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్‌ల కృషి ఫలితమే - విశాఖలో గూగుల్ క్లౌడ్ సంస్థ ఏర్పాటు ద్వారా 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు - అమెరికా తరువాత దేశంలోనే తొలి గూగుల్ క్లౌడ్ ఎఐ హబ్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ కు గర్వ కారణం - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. యూరియా కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నందుకై విడవలూరు మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి రైతులు ఆత్మీయ స్వాగతం పలికారు. రానున్న రబీ సీజన్ కోసం నార్లు పోసుకున్న రైతులకు ఆమె యూరియా కార్డులు పంపిణి చేశారు. కోవూరు నియోజక వర్గంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందచేస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. యూరియా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బ్లాక్ మార్కెట్ నియంత్రించి రైతులకు పారదర్శకంగా యూరియా అందచేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం యూరియా కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. రానున్న రబీ సీజన్‌లో కోవూరు నియోజకవర్గ 78 వేల ఎకరాల సాగు భూమి వుందని రైతాంగ అవసరాల కోసం 10 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని ప్రస్తుతం 11 వందల మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీకి సిద్ధంగా వుందన్నారు. అత్యవసరమైతే మరో 3 వేల 900 టన్నులు యూరియా మార్క్‌ఫెడ్ ద్వారా పంపిణి చేసేందుకు సిద్ధం చేసి వున్నారన్నారు. ప్రతి ఎకరాకు 3 బస్తాల లెక్కన రైతులకు యూరియా అందివ్వాలన్న ఉద్దేశంతో "యూరియా కార్డ్స్" పంపిణి చేస్తున్నామన్నారు. యూరియా కొరత గురించి ప్రతిపక్షం పని కట్టుకొని దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దన్నారు. రానున్న రబీ సీజన్ సందర్భంగా రైతులు ఇప్పుడిప్పుడే నార్లు పోసుకుంటున్నారు. అధిక యూరియా వాడకం వలన ఎక్కువ దిగుబడి వస్తుందన్నది కేవలం అపోహ మాత్రమేనన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా భూసారం పెంచేలా ప్రభుత్వం సబ్సిడీపై జీలుగ, పిల్లిపెసరలాంటి పచ్చి రొట్ట విత్తనాలను అందచేసిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. యూరియాకు బదులుగా నానో యూరియా, బయో ఫర్టిలైజర్స్ లాంటి సప్లిమెంట్స్ వాడితే మెరుగైన ఫలితాలు వస్తాయని వ్యవసాయ ఈ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు చొరవ తీసుకొని ప్రకృతి వ్యవసాయ విధానం దిశగా రైతులను ప్రోత్సహిస్తూ సేంద్రియ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. నాడు మైక్రోసాఫ్ట్ రావడంతో హైదరాబాద్ దేశంలోనే సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఎలా మారిందో అలానే ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నో అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్‌ల కృషి ఫలితంగానే గూగుల్ క్లౌడ్ విశాఖలో ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం అయిందన్నారు. అమెరికా తరువాత దేశంలోనే తొలి గూగుల్ క్లౌడ్ ఎ ఐ హబ్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ కు గర్వ కారణమన్నారు. ఎన్నికల సందర్భంగా చెప్పిన మాట నిలబెట్టుకుంటూ గూగుల్ క్లౌడ్ సంస్థ ఏర్పాటు ద్వారా 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ సూర్య కుమారి, అగ్రికల్చర్ ఎ డి అనిత, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు చెముకుల శ్రీనివాసులు, బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, సత్యం రెడ్డిలతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు టిడిపి యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన ఆక్రమణలను పరిశీలించిన కమిషనర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో బుధవారం పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన నర్సరీ నిర్వాహకులతో కమిషనర్ మాట్లాడి రోడ్డు మార్జిన్ పరిధిలోపలే మొక్కలను ఉంచుకోవాలని హెచ్చరించారు. రోడ్డు మార్గంలో వాహనాల రాకపోకలకు అడ్డంకిగా పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను, ఇతర అడ్డంకులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. రోడ్లను ఆక్రమించి ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టిన తప్పనిసరిగా తొలగించి వేస్తామని




కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## టిడిపి నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ

**- కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు - బాధల్లో వున్న టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడం ఎమ్మెల్యేగా నా బాధ్యత : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించి అకాల మరణం పొందిన తెలుగుదేశం నాయకుల కుటుంబాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మరణిం చిన బుచ్చిరెడ్డి పాళెం మండలం సాల్మన్‌పురం గ్రామానికి చెందిన రఘురామి రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ఆమె సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వవ్వేరు గ్రామానికి చెందిన రఘు శేఖర్ రెడ్డి, సయ్యద్ ఆరిఫా అనే టిడిపి కార్యకర్తల మరణం పట్ల తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలతో మృత్యువాత పడ్డ టిడిపి కార్యకర్త కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన పన్నెం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. పిడుగుపాటుకు గురై అకాల మరణం పొందిన కోవూరు మండలం వేగూరు గ్రామ హరిజనవాడకు చెందిన వెంకయ్య మరియు వేగూరు గ్రామానికి చెందిన నీటి సంఘ డైరెక్టర్లు రామిశెట్టి నాగేశ్వర రావు, మాచవరం లక్ష్మయ్యల మరణం పట్ల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాలతో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులకు పార్టీ అండగా వుంటుందన్నారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులని తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పని చేసిన వవ్వేరు, వేగూరు మరియు సాల్మన్ పురం గ్రామాలలో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకుల సేవలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, కోవూరు మాజీ టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, సాల్మన్ పురం. వేగూరు సర్పంచులు ఓడ పెంచలయ్య, కరేటి అమరావతి, బిజెపి నాయకులు మనోహర్ మరియు టిడిపి నేత కరేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జి ఎస్ టి తగ్గింపుతో రైతులకు ఊరట

**- బియ్యం. ఉప్పు, పప్పు, పాలు, గుడ్లు తదితర ఆహార వస్తువులపై 5 శాతం వున్న జిఎస్టీని పూర్తిగా మినహాయించడం శుభపరిణామం - హార్వెస్టర్, రోటావేటర్‌లాంటి వ్యవసాయ పరికరాలు, ఫెర్టిలైజర్స్, పురుగు మందులపై గతంలో 12 నుంచి 18 శాతం వున్న జిఎస్టీ ఇప్పుడు 5 శాతానికి తగ్గించారు - సామాన్యులు రోజువారీ ఉపయోగించే 83 రకాల వస్తువుల మీద జిఎస్టీ తగ్గింపు - జిఎస్టీ తగ్గడం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 15 వేల వరకు ఆదా అవుతుంది - విడవలూరులో జి ఎస్ టి 2.0 సంస్కరణలపై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు, (రాజధాని వార్తలు):** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన జి ఎస్ టి 2.0 సంస్కరణలతో ధరలు తగ్గి పేద, మధ్య తరగతి ప్రజలు మరియు రైతులు లబ్ది పొందారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. విడవలూరు మండల కేంద్రంలో జి ఎస్‌టి 2.0 సంస్కరణలపై ఆమె ప్రజలు మరియు వ్యాపారస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గతంలో వ్యవసాయ ట్రాక్టర్లపై 12 శాతం వున్న జిఎస్టీ ఇప్పుడు 5% శాతానికి తగ్గించడం ట్రాక్టర్ టైర్లు, ఇతర స్పేర్ పార్ట్స్‌పై 18 శాతం వున్న జిఎస్టీ ప్రస్తుతం 5 శాతానికి పరిమితం చేయడంతో రైతులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. హార్వెస్టర్, రోటావేటర్ లాంటి వ్యవసాయ పరికరాలు, ఫర్టిలైజర్స్ మరియు పురుగు మందులపై గతంలో 12 నుంచి 18 శాతం వున్న జిఎస్టీ యిప్పుడు 5 శాతానికి తగ్గించారన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించిన స్ప్రింక్లర్లపై గతంలో 12 నుంచి 18 శాతం వున్న జిఎస్టీ ఇప్పుడు 5 శాతం తగ్గించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బియ్యం. ఉప్పు, పప్పు, పాలు, గుడ్లు తదితర ఆహార వస్తువులను జిఎస్టీ నుంచి పూర్తిగా మినహాయించడం శుభపరి ణామం అన్నారు. అలాగే విద్యార్థులు ఉపయోగించే నోట్ బుక్స్, పెన్స్‌లాంటి స్టేషనరీ ఉత్పత్తులపై గతంలో 5 నుంచి 12 శాతం వున్న జిఎస్టీని పూర్తిగా తొలగించి జీరో జిఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడి నిర్ణయంతో సామాన్యులు రోజువారీ ఉపయోగించే 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయన్నారు. క్యాన్సర్ తదితర ప్రాణాం తక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్స్‌పై 12 శాతం జీఎస్‌టీ ఉంటే ఇప్పుడు పూర్తిగా తొలగించడాన్ని ప్రజలు స్వాగతిస్తున్నా రన్నారు.

జిఎస్టీ తగ్గడం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 15 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ సూర్య కుమారి, అగ్రికల్చర్ ఎ డి అనిత, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు చెముకుల శ్రీనివాసులు, బెజవాడ వంశి కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, సత్యం రెడ్డిలతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు టిడిపి యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి డ్వాక్రా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ అభినందనలు




**కోవూరు, (రాజధాని వార్తలు):** గ్రామీణ ప్రాంతాలలో పొదుపు సంఘాలను బలోపేతం చేసే డ్వాక్రా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ సేవలను ప్రభుత్వం గుర్తించి 3 సంవత్సరాల పదవీ కాలం నిబంధనను తాత్కాలికంగా తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల డ్వాక్రా సంఘ విఒఏలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విడవలూరు పర్యటనలో వున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి అభినందనలు తెలియచేసారు. గతంలో గ్రామ సంఘాలకు వున్న విఒఏలను ఎంపిక చేసే తొలగించే అధికారాన్ని మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మరియు డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు బదలాయించడాన్ని వారు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో పొదుపు సంఘాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి డ్వాక్రా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ కృతజ్ఞతలు తెలియచేశారు.

# సంపాదకీయం

## సనాతనమా సామాజిక న్యాయమా

భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై నిండు న్యాయస్థానంలో ఆయన విధి నిర్వహణలో ఉండగా జరిగిన బూటు దాడి అత్యంత ఆందోళనకరమైనది. దీని మీద దేశంలో ఆశించిన స్థాయిలో నిరసన వ్యక్తం కాలేదు. ముఖ్యంగా రాజ్యాంగ రక్షణ బాధ్యత గల ప్రభుత్వం నుంచి, పాలక పక్షం నుంచి తగిన స్థాయిలో ఖండన వెల్లడి కాలేదు. ఈ దాడి చేసిన లాయర్ రాకేశ్ కిశోర్ సనాతన ధర్మాన్ని ప్రస్తావించారు. దానిని కాపాడడమే తన దాడి ఉద్దేశమని స్పష్టం చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్నవారు అదే ధర్మానికి అండగా నిలబడినవారు కావడం ఇక్కడ గమనించవలసిన విషయం. తాను కూడా దళితుడనేనని 71 సంవత్సరాల రాకేశ్ కిశోర్ ప్రకటించారు. దళిత కోణానికి ఎక్కువ ప్రాధాన్యం లభించకుండా చూడడానికి ఈ దాడి చేయించినవారు అందుకు దళితుడినే ఉపయోగించారని భావించవచ్చు. ఈ వివాదం నేపథ్యంలోకి వెళ్తే-ఖజురహోలో ముఖం తొలగించిన దేవతామూర్తి విగ్రహం తాను ఇష్టంగా ఆరాధించే విష్ణువు విగ్రహమనీ, దానిని పూర్వస్థితికి తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలనీ కోరుతూ రాకేశ్ దలాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో దావా వేశారు. ఈ విగ్రహం మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సముదాయంలోని జవారి ఆలయంలో ఉన్నది. ఖజురహో ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ - యునెస్కో పరిధిలోనిది. మొగలాయిల కాలంలో దెబ్బతిన్నదని చెబుతున్న ఈ విగ్రహం శతాబ్దాలుగా భారత పురా సర్వే సంస్థ నిరాదరణకు గురి అవుతున్నదని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. తమ ఇష్టదైవం పరిపూర్ణ విగ్రహాన్ని ఆరాధించడానికి భక్తులకు గల ప్రాథమిక హక్కును ఇది ఉల్లంఘిస్తున్నదని అన్నారు. దేశ పౌరులకు ఆరాధనా స్వేచ్ఛను హామీ ఇస్తున్న రాజ్యాంగం 25వ అధికరణ కింద జనహిత వ్యాజ్యాన్ని పిటిషనర్ దాఖలు చేశారు. దీనికి సమాధానంగా 'ముఖం కోల్పోయిన పురాతన విగ్రహాన్ని అలాగే ఉంచవలసిన బాధ్యత తమపై ఉన్నదనీ, దాని స్థానంలో కొత్త దానిని చేర్చడం పురా సంపద పరిరక్షణ నియమాలనూ, ఆ మేరకు గల అంతర్జాతీయ వారసత్వ నిబంధనలనూ ఉల్లంఘించడమే అవుతుంద'నీ ఏఎస్ఐ స్పష్టం చేసింది. జస్టిస్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం ఇదే విషయాన్ని విశదీకరించి పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని ప్రజాప్రయోజన వ్యాజ్యం అనడానికి బదులు ప్రచార ప్రయోజన వ్యాజ్యం అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'మీరు గాఢమైన విష్ణుభక్తుడినని చెప్పుకుంటున్నారు కాబట్టి విగ్రహ పునరుద్ధరణకు ఆయన్నే ప్రార్థించండి' అని విచారణ సమయంలో పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారని తెలిసింది. "సనాతన ధర్మాన్ని అవహేళన చేయడాన్ని సహించబోము" అని లాయర్ రాకేశ్ కిశోర్ బూటు విసురుతూ అరిచారు. తనపై దాడి సమయంలో గవాయ్ మెచ్చుకోదగిన ప్రశాంతతను, పరిణతిని ప్రదర్శించారు. ఆయన తలచుకుంటే రాకేశ్ కిశోర్ అరెస్టుకు ఆదేశించి ఉండవచ్చు, ఆగ్రహోదగ్రులు కావొచ్చు. కాని కోపం తెచ్చుకోలేదు. తన పని తాను చేసుకుంటూ పోయారు. పైపెచ్చు "ఇటువంటి ఘటనలను పట్టించుకోవద్దు, మేమూ పట్టించుకోవడం లేదు, ఇటువంటివి నన్ను ప్రభావితం చేయజాలవు" అన్నారు. దాడి చేసిన వ్యక్తిపై ఎటువంటి చర్యా తీసుకోవద్దని కోర్టును ఆదేశించారు. అప్పటికీ పిటిషనర్ ఆధ్యాత్మిక విశ్వాసాలను, దైవ భక్తిని సీజేఐ అవహేళన చేశారనీ భక్తుల మనోభావాలను గాయపరిచారనీ ఆరోపించేవారు ఉంటారు. అత్యున్నత న్యాయస్థానం దేశ సెక్యులర్ మనుగడకు అభయమిచ్చే రాజ్యాంగానికి రక్షణ కోట. దేశంలోని ప్రార్థనాలయాలు స్వాతంత్ర్యం వచ్చిన నాటికి ఏ స్థితిలో ఉన్నాయో వాటిని అలాగే కొనసాగనివ్వాలని చెప్పుకున్న గాఢ సంకల్పానికి విరుద్ధంగా సాగుతున్న మతోన్మత్తత సమాజాన్ని విభజించి ఎంత అల్లకల్లోలాన్ని సృష్టిస్తున్నదో సీజేఐకి తెలుసు. అటువంటి మరో విపత్తు తలెత్తరాదన్న జాగరూకతతోనే పిటిషనర్‌ను నిరుత్సాహపరిచే వ్యాఖ్యలను ఆయన చేశారని బోధపడుతున్నది. విగ్రహాలను చెక్కేసి వాటి రూపు రేఖలను కప్పిపుచ్చి అన్యమత విగ్రహాలుగా మార్చడం గురించి చాలా చర్చ జరిగింది. బౌద్ధ విగ్రహాలను హిందూ దేవతల విగ్రహాలుగా మార్చారనే విమర్శ కొత్తది కాదు. ప్రస్తుత కేసులో విష్ణు విగ్రహంగా పిటిషనర్ పేర్కొంటున్న విగ్రహం కూడా బుద్ధ విగ్రహం అయి ఉంటే ఆశ్చర్యపోవలసినపని లేదని కొందరు మేధావుల అభిప్రాయం. ఈ కేసులో పిటిషనర్ తన వాదనకు మద్దతుగా పేర్కొన్న రాజ్యాంగ అధికరణ 25 గురించి చూద్దాం. ఎటువంటి విశ్వాసాన్నైనా కలిగివుండే స్వాతంత్ర్యాన్ని భారత పౌరులకు ఈ అధికరణ ఇస్తున్నది. అలాగే శాంతిభద్రతలకు భంగం వాటిల్లని రీతిలో తన మతాన్ని అవలంబించే, దానిని ప్రచారం చేసుకునే స్వేచ్ఛనూ ప్రసాదిస్తున్నది. భారత రాజ్యాంగం 49వ అధికరణ జాతీయ ప్రాధాన్యం గల విగ్రహాలు, కళాఖండాలు, స్థలాలు మున్నగువాటిని కాపాడే బాధ్యతను ప్రభుత్వంపై ఉంచుతున్నది. తవ్వకాల్లో, ఇతరత్రా లభించిన విగ్రహాలను దొరికినవాటిని దొరికినట్టు భద్రపరచవలసిన బాధ్యత ఇందులో ఇమిడి ఉంది. వాటికి ఎటువంటి మార్పులు చేసినా సీజేఐ అన్నట్టు దానివల్ల వాటి సాధికారత దెబ్బతింటుంది. ఇది ఆర్టికల్ 49కి విరుద్ధం. సర్వమత సమానత్వాన్ని కాంక్షించే రాజ్యాంగాన్ని విఫలం చేయించడానికి బీజేపీ పడుతున్న తాపత్రయం తెలిసిందే. సనాతనం కుల వ్యవస్థను పెంచి పోషించిందనీ, మెజారిటీ ప్రజలను శారీరక శ్రమకు పరిమితం చేసి, వారిని, స్త్రీలను విద్యకు, జ్ఞానానికి దూరంగా ఉంచిందనీ సామాజిక న్యాయవాదులు స్పష్టం చేస్తుండగా, సనాతనవాదులు అది ఎలా అబద్ధమో చెప్పలేకపోతున్నారు. కులవివక్ష, స్త్రీలపై అణచివేత అంతరించి దేశం ముందుకు పోవాలంటే సనాతనం వెనుకడుగు వేయాలి. దానిని కాపాడుకోవలసిన అవసరమేమిటో సనాతనవాదులు చెప్పలేకపోతున్నారు.

# పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పొన్నూరు రామకృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు





**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు స్థానిక సొసైటీ కార్యాలయంలో సొసైటీ డైరెక్ట్ సానే వెంకటరమణయ్య యూత్ లీడర్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ అందరికీ రాజకీయాలు నేర్పిన రాజకీయ గురువుకు పుట్టినరోజు జరుపుకోవటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన కోరారు. అనంతరం పిఎ సిఎస్ చైర్మన్ పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ తనకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. యువతకు అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సాని వెంకటరమణయ్య శివుడు రాజా గౌడ్ పద్మనాభ రెడ్డి, ఎంట్రపాటి మహేంద్ర, బండికట్టు రవీంద్రబాబు విజయ్ కుమార్ ధనుంజయ రెడ్డి కూరపాటి సురేష్, చిరంజీవి, సురేష్, అనిల్, లోకేష్, జనసేన నాయకులు నీటి సంఘం మెంబర్ మహేష్, జాకిర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భర భారత కార్యశాల

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గం, కోవూరు మండల అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సుబ్బారావు అధ్యక్షతన కోవూరు నగరంలోని శ్రీ రామాలయంలో ఆత్మ నిర్భర భారత్ కోవూరు మండల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆత్మనిర్భార్ భారత్ జిల్లా కో కన్వీనర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని, జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిరాజు చక్రవర్తి పాల్గొన్నారు. సెప్టెంబర్ 25వ తేదీ శ్రీపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నుండి డిసెంబర్ 25వ తేదీ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్పేయి జయంతి వరకు ఆత్మనిర్భర పేరుతో స్వదేశీ వస్తువులు వినియోగించండి, విదేశీ వస్తువును బహిష్కరించండి అని ప్రజల్లో అవగాహన చేయాలని నిర్ణయించడం జరిగింది. స్వదేశీ వస్తువులను వినియోగించి, విదేశీ వస్తువులను బహిష్కరిస్తామని ఆత్మనిర్బర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మనిర్భర భారత్ కోవూరు మండల మహిళా కన్వీనర్ శ్రీమతి వల్లపు ఝాన్సి, సోషల్ మీడియా కన్వీనర్ రూపనగంట్ల శశిధర్, ధోనిపర్తి శ్రీనివాసులు, కొండవీటి లక్ష్మీనారాయణ, చిలుకోటి నాగరాజు, చిలుకోటి నాగరాజు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే : మెప్మా ఐబీ అంకయ్య : కమిషనర్ బాలకృష్ణ





**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటి ఆవరణలో సమక్య మహిళలకు, శ్రీచైతన్య స్కూల్ స్టూడెంట్స్‌లతో "గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే" గురించి మెప్మా ఐబి అంకయ్య, కమీషనర్ బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అందరికీ అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా సంస్తాగత నిర్మాణ నిపుణుడు వి.అంకయ్య మాట్లాడుతూ మహిళలు ప్రతిరోజు యోగా, వ్యాయామంతో రోజును ప్రారంభించాలి, పౌష్టికాహారం తీసుకోవాలి ఫాస్ట్ ఫుడ్‌కి దూరంగా ఉండాలి. చేతుల పరిశుభ్రతను పాటిస్తే 70% వ్యాధులు నుండి రక్షణ పొందవచ్చు అని డయేరియా, కలరా, ఊపిరితిత్తుల వ్యాధులు, మలేరియా వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అని తెలియజేశారు. అదే విధానంగా చేతులను ఏడు రకాల పద్ధతులలో శుభ్రం చేసుకోవాలని సోప్ కచ్చితంగా వాడాలి అని చేసి చూపించడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ బాలకృష్ణ హ్యాండ్ వాష్ యొక్క ఉపయోగాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సి ఓ నర్మదా, మహేంద్ర టి యల్ ఎఫ్ అధ్యక్షురాలు లక్ష్మి కార్యదర్శి ఈశ్వరమ్మ ఆర్పీలు, టి యల్ ఎఫ్ ఇ సి పాల్గొన్నారు. మాట్లాడుతూ మెప్మా ఆర్పిలు చేతుల పరిశుభ్రత గురించి అవగాహన చేసుకొని అన్ని సంఘు, సమాఖ్య సమావేశాలలో అజెండా పాయింట్ పెట్టాలని అందరికీ తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు ఆశాలు, ఏ ఎన్ ఎంలు పాల్గొన్నారు.

# ప్రధాని సభను విజయవంతం చేస్తాం : మంత్రి నారాయణ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న కర్నూలు మహాసభకు కౌంట్ డౌన్ ప్రారంభం కావటంతో ఏర్పాట్లపై మంత్రుల బృందం స్పీడ్ పెంచింది. సహచర మంత్రులతో కలిసి నంద్యాల టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. టీడీపీ ఆఫీస్‌కు విచ్చిన మంత్రుల బృందానికి స్థానిక టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలాల వారీగా బస్సుల కేటాయింపు, ఫుడ్ సప్లై, ఇతర ఏర్పాట్లపై మంత్రుల బృందం సుదీర్ఘంగా చర్చించారు.

అన్ని ప్రాంతాల నుంచి రేపు ఉదయం 11 గంటలకల్లా బస్సులు కర్నూలు చేరుకోవాలని మంత్రులు సూచిం చారు. జనసేన, బీజేపీ నేతల సమన్వ యంతో సభను విజయ వంతం చేయాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ నారాయణ మాట్లాడుతూ జిఎస్టీలో మార్పుల వల్ల దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భారం తగ్గించి ఆదాయాన్ని పెంచేందుకు జీఎస్టీని సులభతరం చేసిన ప్రధాని మోదీ పట్ల కృతజ్ఞతాభావంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపేందుకు కర్నూలులో గురువారం సభ నిర్వహిస్తున్నామన్నారు. శ్రీశైలంలో దర్శనం చేసుకొని కర్నూలు సభకు ప్రధాని మోదీ హాజరౌతారని తెలియజేశారు. ప్రధాని సభకు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎన్ ఎం డీ ఫరూక్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవి, పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, శాప్ చైర్మన్ రవినాయుడు, నంద్యాల టీడీపీ పరిశీలకులు నరసింహ నాయుడు, టీడీపీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజానికి అంగన్వాడీలు వేదికలు

## - పోషకాహార వారోత్సవాల్లో ఎమ్మెల్యే రాజప్ప



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఆరోగ్యవంతమైన సమాజానికి అంగన్వాడీ కేంద్రాలు వేదికలుగా ఉన్నాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. ఐసిడిఎస్ సామర్లకోట కార్యాలయంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా బుధవారం సామూహిక సీమంతాల కార్యక్రమం సిడిపివో జి ఉష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిన రాజప్ప పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ ఆరోగ్యవంతమైన సమాజానికి అంగన్వాడీ కేంద్రాలు వేదికగా నిలుస్తున్నాయన్నారు. వీటిద్వారా పుట్టినరోజు బిడ్డ మొదలు బాలింతలకు, గర్భిణులకు పోషకాహారాన్ని అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణ భాధ్యతలు అంగన్వాడీలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గర్భినులకు సీమంత కార్యక్రమంలో పోషకాహారాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అందుగుల మణి కుమారి, జనసేన నాయకులు పిట్టా జానకి రామారావు, సిడిపివో ఉషలు మాట్లాడగా కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, సరోజ వాసు, సొసైటీ అధ్యక్షులు పైణ్ణి శ్రీనివాసరావు, వల్లూరి దొరబాబు, సెక్టార్ సూపర్వైజర్‌లు సుల్తానా బీబీ, ఎన్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో హర్షాతిరేకాలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వం దసరా కానుకగా దేశ ప్రజలకు అందించిన నూతన జీఎస్టీ 2.0కు (జీఎస్టీ స్లాబుల తగ్గింపుకు ప్రజలనుంచి హర్షం వ్యక్తమవుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణంలోని మహారాణి కాలేజ్ ఎదురుగా పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరమణి ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయ చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రాజసురి బాబురాజు, బీజేపీ నాయకులు విత్తనాల వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిన రాజప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడా లేని అభివృద్ధి జరిగిందన్నారు. జిఎస్టి స్లాబుల కుదింపు వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు భారీగా ఆర్థికపరమైన ఊరట కలుగుతుందన్నారు. మొత్తం 83 రకాల వస్తువులపై జిఎస్టి తగ్గింపు జరిగిందన్నారు. స్లాబుల తగ్గుదల సామాన్యులతో పాటు వ్యాపార వర్గాలకు మేలు చేసే విధంగా ఉందన్నారు. జీఎస్టీ స్లాబుల తగ్గుదలతో ప్రతీ కుటుంబానికి రూ. 15 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సామాన్యుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కెవి సూర్య నారాయణ, పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్షిత త్రాగునీటితో సంపూర్ణ ఆరోగ్యం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రక్షిత త్రాగునీరు అందించడం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించిన వారమవుతామని సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కే ఎన్ వి ప్రసాద్రావు అన్నారు. సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈలు, డిప్యూటీ ఎంపీడీవోల 8వ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. త్వరలో ఈ రెండు విభాగాల గ్రామ స్థాయి అధికారులైన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు కూడా ఈ శిక్షణ ఇస్తామని ప్రిన్సిపల్ చెప్పారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఇ అబ్దుల్ మదీన్ మాట్లాడుతూ భావితరాలకు తాగునీటి భద్రత కల్పించాల్సిన బాధ్యత రెండు శాఖలపై ఉందన్నారు. గ్రామస్థాయిలో తాగునీటి భద్రతపై ప్రణాళిక ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నైపుణ్య శిక్షణలు ఇప్పిస్తోందని ఆయన తెలిపారు. అనంతరం శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఇలు ఉమాశంకర్, శ్రీనివాస్, పెద్దాపురం డిఇ స్వామి, కాకినాడ డిఎల్ పి వో అమ్మాణి, సీనియర్ ఫ్యాకల్టీ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెట్రిమారన్‌తో కోలీవుడ్ కల్ట్ డైరెక్టర్.. ఏంటి మ్యాటర్?




కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ గురించి అందరికీ తెలిసిందే. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను సినిమాల రూపంలో తెరకెక్కిస్తుంటారు. సామాజిక నేపథ్యం, హ్యూమన్ ఎమోషన్స్ లోతుగా ఆవిష్కరించే అతికొద్ది మంది దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి కూడా వాస్తవితకు దగ్గరగా ఉండే సినిమాలు తీస్తూ అందరినీ మెప్పిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ విజయాలు అందుకుంటున్నారు. ఇప్పటికే వరకు కెరీర్‌లో ఐదు నేషనల్ అవార్డులు అందుకుని సత్తా చాటిన వెట్రిమారన్‌తో దాదాపు వర్క్ చేయాలని ప్రతి ఒక్క హీరో కోరుకుంటారు. వారిలో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా ఉన్న విషయం తెలిసిందే. ఆ విషయాన్ని తారక్ పలుమార్లు తెలిపారు. వివిధ సందర్భాల్లో మనసులోని కోరికను వెలిబుచ్చారు. ఆ మధ్య ఓ స్క్రిప్ట్ విషయంలో చర్చలు జరిగినట్లు టాక్ వచ్చింది. కానీ ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు. అయితే తారక్ – వెట్రిమారన్ కాంబోలో ఫ్యూచర్‌లో మూవీ తప్పకుండా వస్తుందని అంతా ఫిక్స్ అయ్యారు. అనౌన్స్మెంట్ కోసం వెయిట్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డ్రాగన్ మూవీతో బిజీగా ఉన్నారు. ఇప్పుడు వెట్రిమారన్ కోసం రంగంలోకి దిగారు. ఆయన దర్శకత్వం వహిస్తున్న సినిమాకు మద్దతు తెలుపుతున్నారు. వెట్రిమారన్ ఇప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో శింబుతో అరసన్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఆ మూవీ.. చాలా కాలంగా వార్తల్లో ఉండగా.. ఇటీవల మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేశారు. ఇంట్రెస్టింగ్ టైటిల్ ను ఫిక్స్ చేసి... ఇంటెన్స్ ప్రీ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. వెట్రిమారన్ మార్క్ యాక్షన్ థ్రిల్లర్‌గా మూవీ ఉండనుందని క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా స్పెషల్ అప్డేట్ ఇవ్వనున్నారు. అరసన్ మూవీ ప్రోమోను శుక్రవారం లాంచ్ చేయనున్నారు. అయితే అరసన్ మూవీ తెలుగులో సామ్రాజ్యం టైటిల్‌లో విడుదల కానుంది. దీంతో జూనియర్ ఎన్టీఆర్‌ను రంగంలోకి దించారు. తెలుగు ప్రోమోను తారక్ అక్టోబర్ 17 ఉదయం 10:07 గంటలకు ఆవిష్కరిస్తారని మేకర్స్ తెలిపారు. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే.. తెలుగు ప్రోమోకు తారక్ వాయిస్ ఓవర్ కూడా ఇచ్చారు. దీంతో ఆయన ఫ్యాన్స్.. ప్రోమో కోసం వెయిట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే గతంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్‌షా మూవీలో శింబు.. ఓ మై డైమండ్ గర్ల్ సాంగ్ పాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు శింబు సినిమాకు తెలుగులో తారక్ మద్దతుగా నిలిచారు.

# తిలక్ వర్మ కటౌట్‌తో మెగాస్టార్ బిగ్ సర్‌ప్రైజ్



షూటింగ్ సెట్ అంటే లైట్స్, కెమెరా, యాక్షన్ అనే హడావుడి ఉంటుంది. కానీ, 'మన శంకర వరప్రసాద్ గారు' సెట్‌లో ఆ రోజు సీన్ రివర్స్ అయింది. సినిమా హంగామాను పక్కనపెట్టి, క్రికెట్ ఫీవర్ నడిచింది. దానికి కారణం, మెగాస్టార్ చిరంజీవి ఇండియన్ యంగ్ క్రికెట్ సెన్సేషన్ తిలక్ వర్మకు ఇచ్చిన స్వీట్ సర్‌ప్రైజ్. ఇది చూశాక, చిరును ఎందుకు 'బాస్' అంటారో మరోసారి క్లియర్‌గా అర్థమైంది. ఇది కేవలం ఒక అభినందన కాదు, ఒక లెజెండ్ చూపించిన క్లాస్. చిరంజీవి ఎప్పుడూ కూడా టాలెంట్ ఉన్న వారికి తనదైన మద్దతు ఇస్తుంటారు. అవసరమైతే వారు మరో రేంజ్‌కు వెళ్లేలా సపోర్ట్ చేస్తారు. ఇక ఆసియా కప్‌లో పాక్‌పై తిలక్ వర్మ ఆడిన ఇన్నింగ్స్‌కు దేశం మొత్తం ఫిదా అయిన విషయం తెలిసిందే. ఇక మెగాస్టార్ కూడా తిలక్ ఆటపై ఇదివరకే ప్రశంసలు కురిపించారు. ఇక ఆ కుర్రాడిని తన సెట్‌కు పిలిచి, పర్సనల్‌గా అభినందించాలని ఫిక్స్ అయ్యారు. ఇది కేవలం క్రీడలను గౌరవించడమే కాదు, కరెక్ట్ టైమ్‌లో కరెక్ట్ టాలెంట్‌ను గుర్తించి ఇచ్చే మెగా కిక్. సెట్‌లోకి తిలక్ ఎంటర్ అవ్వగానే, మొత్తం వైబ్ మారిపోయింది. చిరు అతన్ని ఎంతో ఆప్యాయంగా పలకరించి, శాలువాతో సత్కరించారు. అసలు సిసలైన మూమెంట్ అప్పుడు వచ్చింది. తిలక్ కెరీర్‌కే హైలైట్‌గా నిలిచే విన్నింగ్ షాట్‌ను ఒక మైండ్‌బ్లోయింగ్ పెయింటింగ్‌గా మార్చి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ తర్వాత కేక్ కటింగ్, నయనతార, అనిల్ రావిపూడి, నిర్మాతల అప్లాజ్.. ఆ మూమెంట్ నెక్స్ట్ లెవెల్. ఈ సర్‌ప్రైజ్ తిలక్ వర్మకు ఎలాంటి బూస్ట్ ఇస్తుందో మాటల్లో చెప్పలేం. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు ఏకంగా మెగాస్టార్ నుంచి ఇలాంటి రెస్పెక్ట్ దొరకడం అంటే, అది అతని కాన్ఫిడెన్స్‌ను స్కై లెవెల్‌కి తీసుకెళ్తుంది. ఇది అతని పర్ఫార్మెన్స్‌పై ఖచ్చితంగా పాజిటివ్ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇక తిలక్ వర్మను మెగాస్టార్ ఇదివరకే కలిశారు. గతంలో టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్‌లో కూడా పక్కనే కూర్చుని అతనితో మ్యాచ్ చూశారు. ఇక మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతికి రిలీజ్ కానుంది.

ఫ్యాన్స్‌కు కావాల్సిన వింటేజ్ చిరును, ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌ను, గ్రేస్‌ను ఈ సినిమాలో పక్కాగా చూపిస్తానని అనిల్ రావిపూడి మాటిచ్చాడు. దానికి శాంపిల్‌గా వచ్చిన 'మీసాల పిల్ల' పాట ఇప్పటికే యూట్యూబ్‌లో నేషనల్ వైడ్ సెన్సేషన్ క్రియేట్ చేసి, సినిమాపై అంచనాలను స్కై లెవెల్‌కి తీసుకెళ్లింది. సుస్మిత కొణిదెల, సాహు గారపాటి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా వెంకటేష్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు.

# స్టేజ్ పై అదరగొట్టేసిన డ్యూడ్ బ్యూటీ.. ఆ స్టెప్స్ ఏంటి గురూ!




దక్షిణాది ఇండస్ట్రీలో అత్యంత ఎక్కువ ప్రజాదరణ ఉన్న యంగ్ హీరోయిన్లలో ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఈ బ్యూటీ కూడా చేరిపోయింది. ఆమె నటించిన ప్రేమలు మూవీ ఓవర్ నైట్‌లో స్టార్‌ను చేసింది. ఇప్పటికే ఆ హీరోయిన్ ఎవరో మీకు అర్థమయ్యే ఉంటుంది..ఆమెనే మలయాళ బ్యూటీ మమిత బైజు.. ఒకప్పుడు మలయాళంలో సినిమాలు చేస్తూ మలయాళ ఇండస్ట్రీకి మాత్రమే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ.. ప్రేమలు మూవీ తర్వాత దక్షిణాది ఇండస్ట్రీలో ఉన్న యంగ్ హీరోయిన్లలో ఒకరిగా పేరు తెచ్చుకుంది. ప్రేమలు సినిమాతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా డ్యూడ్ మూవీతో మరోసారి మనల్ని అలరించడానికి రాబోతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా డ్యూడ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈమె చేసిన డ్యాన్స్ ఎంతో మందిని ఆకట్టుకుంది. డ్యూడ్ మూవీ తమిళం, తెలుగు భాషల్లో అక్టోబర్ 17న అంటే మరికొద్ది గంటల్లో విడుదల కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాని పెద్ద ఎత్తున ప్రమోట్ చేస్తూ ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్తున్నారు. అయితే ఇప్పటికే ఈ సినిమాలో నటించిన ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు కి తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ ఉండడం సినిమాకి ప్లస్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉండగా తాజాగా డ్యూడ్ మూవీ తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి హైదరాబాద్లో గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మమిత బైజు తన ఎనర్జిటిక్ డాన్స్ పర్ఫామెన్స్‌తో స్టేజ్‌పై ఇరగదీసింది.. డ్యూడ్ మూవీ సాంగ్‌కి మమిత బైజు వేసిన స్టెప్పులు ఎంతో మందిని ఆకర్షించాయి. ముఖ్యంగా ఆమె ఎనర్జీ డాన్స్ మూమెంట్స్‌తో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.. అయితే ఇప్పటి జనరేషన్ హీరోయిన్లు కేవలం సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించామా లేదా అన్నట్లు చూస్తారు. కానీ మమిత బైజు మాత్రం కేవలం గ్లామర్ మాత్రమే కాదు తన యాక్టింగ్, నటనతో కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్లో మమిత బైజు చేసిన డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ వీడియో చూసిన నెటిజన్స్ హీరోయిన్ అంటే మీలా ఉండాలి.. వాటే పర్ఫామెన్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.. డ్యూడ్ మూవీ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్ హీరోగా.. మమిత బైజు హీరోయిన్‌గా వస్తున్న ఈ మూవీ పెళ్లికి సంబంధించిన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఈ మూవీకి కీర్తిశ్వరన్ డైరెక్షన్ వహించారు.

మమిత బైజు డ్యూడ్ మూవీ తర్వాత విజయ్ దళపతి నటిస్తున్న ఆయన చివరి మూవీ జననాయగన్ షూటింగ్లో జాయిన్ అవ్వబోతుంది. అలాగే డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య నటిస్తున్న సూర్య 46వ మూవీలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. అలా ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాది విడుదల కాబోతున్నాయి.

# త్రివిక్రమ్ - తమన్... ఎవరు ఎవరికి హ్యాండ్ ఇచ్చారు?



టాలీవుడ్‌లో చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న రెండు కాంబోలు ఎట్టకేలకు సెట్ అయ్యాయి. అందులో మొదటిది మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో సినిమా అనే విషయం తెల్సిందే. బాహుబలికి ముందు నుంచే వీరి కాంబోలో మూవీ గురించి చర్చలు జరిగాయి. నిర్మాత నుంచి వీరిద్దరూ అడ్వాన్స్ తీసుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చింది. ఎట్టకేలకు మహేష్‌బాబు, రాజమౌళి కాంబో మూవీ షూటింగ్ ప్రారంభం కావడం మాత్రమే కాకుండా వచ్చే ఏడాదిలో సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. అయితే రాజమౌళి నుంచి ఇప్పటి వరకు ఆ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. ఇక మరో లాంగ్ వెయిటింగ్ కాంబో మూవీ వెంకటేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో మూవీ. ఈ సినిమా ఇటీవలే పట్టాలెక్కిన విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ సినిమా గురించి ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. త్రివిక్రమ్ కెరీర్ ఆరంభంలో వెంకటేష్ సినిమాలకు రచయితగా చేశారు. ఆ సమయంలోనే వీరిద్దరి కాంబోలో మూవీ అనుకున్నారు. కానీ సాధ్యం కాలేదు. త్రివిక్రమ్ మార్కెట్ అమాంతం పెరగడంతో పాటు, యంగ్ స్టార్ హీరోలు వరుసగా త్రివిక్రమ్‌తో సినిమాల కోసం క్యూ కట్టిన నేపథ్యంలో వెంకటేష్‌తో మూవీ ఆలస్యం అయింది. ఎప్పుడు తీసినా వెంకటేష్ గారితో ఒక మంచి సినిమా చేస్తాను అంటూ త్రివిక్రమ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చాడు. అన్నట్లుగానే వెంకటేష్ బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్లుగా, తన మార్క్‌ను మిస్ కాకుండా త్రివిక్రమ్ సినిమాను తీయడం మొదలు పెట్టాడు. అయితే ఈ సినిమాకు సంగీతాన్ని తమన్‌తో కాకుండా హర్షవర్ధన్ రామేశ్వర్‌తో చేయించడం చర్చనీయాంశం అవుతుంది. దేవిశ్రీ నుంచి తమన్‌కు మారిన త్రివిక్రమ్ ఇప్పుడు మళ్లీ త్రివిక్రమ్‌ను సైతం సైడ్ చేయడం వెనుక ఉద్దేశం ఏంటని అంతా ప్రశ్నిస్తున్నారు. వెంకటేష్‌తో త్రివిక్రమ్ రూపొందిస్తున్న సినిమా మ్యూజికల్‌గా ప్రాధాన్యత కలిగి ఉంటుందట. అయిదు లేదా ఆరు పాటలు ఉండటంతో పాటు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలోనూ కాస్త ఎక్కువ శ్రద్ధ మ్యూజిక్ డైరెక్టర్ పెట్టాల్సిన అవసరం ఉంటుందట. అందుకే ఈ సినిమాకు తమన్‌ను కాకుండా హర్షవర్ధన్‌ను ఎంపిక చేశాడని పుకార్లు వస్తున్నాయి. తమన్ చేతిలో లెక్కకు మించిన సినిమాలు ఎప్పుడూ ఉంటాయి. ఆయన ప్రతి సినిమాకు సమయం కేటాయిస్తాడు. కానీ ఆయన ఏ సినిమాకు ఎక్కువ సమయం కేటాయించడు అనే విమర్శలు ఉన్నాయి. అందుకే తమన్ చేతిలో కంటే ఈ సినిమాను హర్షవర్ధన్ రామేశ్వర్ చేతిలో పెడితే బాగుంటుంది అనే అభిప్రాయానికి త్రివిక్రమ్ వచ్చాడని, అందుకే ఈ మార్పు అంటూ కొందరు మాట్లాడుకుంటూ ఉన్నారు. మొత్తానికి తమన్ చేతిలోకి వెంకటేష్ మూవీ రాకపోవడం చర్చనీయాంశం అయింది. త్రివిక్రమ్‌కి తమన్‌తో మంచి బాండింగ్ క్రియేట్ అయింది. ఇద్దరి కాంబోకి మంచి విజయాలు దక్కిన విషయం తెల్సిందే. ముఖ్యంగా అల వైకుంఠపురంలో సినిమా ఏ స్థాయి మ్యూజికల్ హిట్‌గా నిలిచిందో తెలిసిందే. అలాంటి కాంబో ఇప్పుడు బ్రేక్ కావడం ఖచ్చితంగా అభిమానులకు కాస్త ఆవేదన కలిగించే విషయం అనడంలో సందేహం లేదు. ఇంతకు వెంకటేష్ సినిమాకి తమన్ దూరం కావడానికి స్వయంకృతమా లేదంటే కావాలని త్రివిక్రమ్ తప్పించాడా అనేది కాలమే సమాధానం చెప్పాలి. ఇద్దరిలో ఎవరు ఎవరికి హ్యాండ్ ఇచ్చినా ప్రేక్షకులు ఒక మంచి కాంబోను మిస్ అవుతున్నారు అనేది మాత్రం వాస్తవం. ఈ మిస్సింగ్ ఈ సినిమాకే పరిమితం కావాలని, భవిష్యత్తులో వీరిద్దరు మళ్లీ సినిమాలు చేయాలని, త్రివిక్రమ్ మాటలకు తమన్ మ్యూజిక్ జత కలవాలని అంతా కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

# వైద్యకళాశాలను త్వరగా పూర్తి చేయాలి

## - జిజిహెచ్‌లో రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. మెడికల్ కాలేజీ నిర్మాణం, ఇతర అంశాలపై తమ ఛాంబర్‌లో బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రస్తుత భవనాల నిర్మాణ పరిస్థితి, ఆసుపత్రి భవనం, హాస్టల్ భవనాల నిర్మాణం గురించి ఆరా తీశారు. ఇప్పటివరకు జరిగిన పనులు, మొత్తం పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందీ తదితర అంశాలను తెలుసుకున్నారు. పనుల వేగాన్ని పెంచి భవనాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పై సమీక్షించారు. ఆసుపత్రి మరమ్మతులకు, లోపల రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపిఎంఎస్ఐడిసిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దేవి మాధవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజ, ఎపిఎంఎస్ఐడిసి ఇఇ భారతి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పి ఎం ఏ వై క్రింద మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. పి ఎం ఏ వై క్రింద జిల్లాలో 8259 గృహాలు లక్ష్యం కాగా 6873 గృహాలు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన 1386 గృహాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముందుగా అర్బన్‌లో స్వంత స్థలాలు ఉన్న గృహాలను పూర్తి చేయాలని తెలిపారు. రూఫ్ లెవెల్‌లో, ఆర్.సి స్థాయిలో ఉన్నవన్నీ పూర్తి కావాలని, ఇకపై ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. కాలనీ లలో నిర్మాణాలకు అనువుగా ఉన్నవాటిని గుర్తించి, అందుకు ఎంత మేరకు భూమి అవసరం అవుతుందో ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి మురళీ ప్రసాద్, డీ.ఈ లు, ఏ ఈలు పాల్గొన్నారు.

# పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించిన కలెక్టర్ ఎస్ . రామసుందర్ రెడ్డి

## - ఎం.ఎస్.ఎం.ఈ పార్కు స్థలాల పరిశీలన - బొండపల్లి మండలం కొండకిండాంలో ఎం ఎస్ ఎం ఈ పార్కుకు మొత్తం 57 ఎకరాలకు కేటాయించడం జరిగింది : తాసిల్దార్ రాజేశ్వర రావు





**బొండపల్లి/ గజపతినగరం/ విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిపై కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి దృష్టి సారించారు. ఏపిఐఐసి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిని బుధవారం పరిశీలించారు. ముందుగా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి కొత్తవలస మండలం బలిఘట్టంలో నిర్మాణంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కును సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. మ్యాపులను పరిశీలించారు. ఈ పార్కుకు సుమారు 57.09 ఎకరాలను కేటాయించడం జరిగిందని, దీనిలో తొలిదశ క్రింద 22 ఎకరాల్లో 82 ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నామని ఎపిఐఐసి అధికారులు వివరించారు. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 300 చదరపు మీటర్లు ఉంటుందని, రోడ్లు, కాలువలు తదితర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కేటాయించిన 57 ఎకరాలు పోను, మిగిలి ఉన్న 13 ఎకరాలను కూడా ఎపిఐఐసికే అప్పగించాలని కొత్తవలస తాహసీల్దార్ అప్పలరాజును కలెక్టర్ ఆదేశించారు. బొండపల్లి మండలం కొండకిండాంలో నిర్మితమవుతున్న ఎం.ఎస్.ఎం.ఈ పార్కును కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఇక్కడి పార్కుకు కూడా మొత్తం 57 ఎకరాలను కేటాయించడం జరిగిందని తాహసీల్దార్ రాజేశ్వర్రావు తెలిపారు. దీనిలో తొలి దశ క్రింద 20 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎపిఐఐసి అధికారులు వివరించారు. సంబంధిత మ్యాపులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పార్కులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బి.వి ప్రభుజి, ఎ.పి.ఐ.ఐ.సి డి.జెడ్.ఎం జయచంద్ర, జె.ఈ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమలాపురం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు

**అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, (రాజధాని వార్తలు):** గంధం దుర్గా కొండలరావుకు చెందిన భూమిని ఆన్లైన్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ అశోక్ ప్రసాద్. రైతు నుండి తహసీల్దారు అశోక్ ప్రసాద్ లక్ష రూపాయలు డిమాండ్. 50 వేల రూపాయలకు సెటిల్ చేసిన వీఆర్ఎ రాము. వీఆర్ఎ రాము ద్వారా తహసీల్దార్ అశోక్ ప్రసాద్ 50 వేల నగదు తీసుకుంటుండగా రెడ్ హాండెడ్‌గా పట్టుకున్న ఎసిబి అధికారులు. దీంతోపాటు తహసీల్దారు టేబుల్‌లో అనధికారికంగా ఉన్న రూ. 5,84,500 స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు. మొత్తం రూ.6,34,500 స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు. ఎసిబి దాడులలో డిఎస్పీ ఎం.కిషోర్ కుమార్, సిఐలు వై.సతీష్,



ఎన్.వి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






**తగరపువలస, (రాజధాని వార్తలు):** స్థానిక శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం చిట్టివలస ఎస్ ఎల్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రావు హాజరయ్యారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆలోచనలతో ఉండాలని ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సీనియర్ జూనియర్ అనే బేధాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని కాలేజీకి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు వివరించారు మరో అతిథి భవాని ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ అన్నిపు లోహితుడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కష్టపడే తత్వం అలవర్చుకోవాలని చెప్పారు శ్రీకృష్ణ కళాశాల కరెస్పాండెంట్ బి నరసింగరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎంతో క్రమశిక్షణతో కష్టపడి చదువుతున్నారని మీ అందరి సహకారంతో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని అలాగే ఈ వేడుకలను నిర్వహించుకున్నామని విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

అలాగే 10 పాయింట్లు లకు 9.87 పాయింట్లు నుండి 9.00 సాధించిన విద్యార్థులకు సన్మానించి బహుమతులు అందించారు ఈ వేడుకలలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సి పల్ జె సతీష్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ కే సింహాచలం అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో వీరమరణం పొందిన పోలీసు మహావీరులకు అంకితంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ "శౌర్యం - స్మృతి" సంపుటాలు ఆవిష్కరణ





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవ సరసన, విజయనగరం జిల్లా పోలీసు పరిధిలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టబడింది. విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్ ప్రత్యేక కార్యక్రమంలో "శౌర్యం" (తెలుగు) మరియు "స్మృతి" (ఆంగ్లం) పేరుతో రూపొందించిన అమరవీరుల స్మారక బ్రోషర్లను ఆవిష్కరించారు. ఈ పవిత్ర గ్రంథాలలో అమరవీరుల త్యాగాలు నిక్షిప్తమై ఉన్నాయి. అశోక చక్ర బహుమతి గ్రహీత (మరణానంతరం) కరణం ప్రసాద్ బాబు – గ్రేహౌండ్స్. ముద్దాడ గాంధీ, చిరంజీవి – ఆయన గన్‌మన్, మొదలగు వారు. సాలూరు కోర్టు వద్ద విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసి సాహసం, ధైర్యం, దేశభక్తికి నిదర్శనంగా నిలిచిన వీరు విజయనగరం జిల్లాకు చెందిన మహా అమరులుగా చరిత్రలో నిలిచారు.

ఈ సాహిత్య రీతిలో రూపొందించిన స్మారక బ్రోషర్లు హైకోర్టు న్యాయవాది మరియు పోలీసు ట్రైనర్ సురేష్ బేత రూపకల్పన చేశారు. పోలీసు చరిత్రలో ఇలాంటి ఆలోచనాత్మక, భావోద్వేగపూరిత నివాళి మొదటిసారిగా జిల్లా స్థాయిలో ఆవిష్కృతం కావడం గర్వకారణం. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌమ్యలత పాల్గొని ఈ వేడుకకు మరింత విశిష్టతను చేకూర్చారు. ఈ సంపుటాలను అధికారికంగా జిల్లాకు అందజేసిన వారు గుర్రేజ్ సలాహ్ దంపతులు, ముంబై గ్యాస్ లైట్ స్టోర్స్ మ్యానేజింగ్ డైరెక్టర్, విశాఖపట్నం. పోలీసు సంక్షేమపట్ల అపారమైన మమకారం కలిగిన వీరు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.ఆర్.దామోదర్, ఐపీఎస్ మాట్లాడుతూ "అమరవీరుల సేవా తపస్సుకు ఈ సాహిత్య నివాళి ప్రతి పోలీసు సిబ్బందిలో ధైర్యస్ఫూర్తిని నూరిపోస్తుంది. అమరవీరుల కుటుంబాలకు గౌరవాన్ని చాటుతుంది. పోలీస్ కమమెరేషన్ వీక్‌కి ఇది రాష్ట్రానికి ఆదర్శప్రాయ ఆరంభం" అని తెలిపారు. ఈ ప్రయత్నం ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా జిల్లాస్థాయి పోలీసు విభాగం ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభం కావడం విశేషం. భవిష్యత్‌లో ఇది తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ప్రేరణారూపంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణకు సంబంధించిన సమగ్ర ఫోటోలు మరియు వీడియోను జిల్లా పోలీసు కార్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా పత్రికా మాధ్యమాలు, డిజిటల్ వేదికలకు అందుబాటులో ఉంచనుంది. ఈ కార్యక్రమం ద్వారా విజియానగరం జిల్లా పోలీసు విభాగం మరోసారి నిరూపించింది. "పోలీసు వీరుడు మరణించాడా అనేది చరిత్ర అడిగే ప్రశ్న కాదు.. అతని త్యాగం ఎన్ని తరాలకు ప్రేరణనిస్తుందో అదే అసలైన సమాధానం."

# దివంగత సీనియర్ జర్నలిస్టు "బొర్రా"కు ఏపీయూడబ్ల్యూజే ఘన నివాళి




**విజయనగరం/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు ఏపీయూ డబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షుడు బొర్రా వెంకట సత్యనారాయణ (80) మృతికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సంస్మరణ కార్యక్రమం జరిగింది. సత్యనారాయణ ప్రారంభంలో ఈనాడు దినపత్రికలో ఆ తర్వాత ఆంధ్రప్రభలో, సుదీర్ఘకాలం ఆంధ్రభూమిలో గజపతినగరం విలేకరిగా పని చేశారు. ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షునిగా రెండు సంవత్సరంలు పనిచేసి జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారు. సత్యనారాయణకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సత్యనారాయణ కుమారుడు నరసింగరావు కూడా జర్నలిజంలోనే కొనసాగుతున్నారు. ఆయన సంతాప కార్యక్రమం బుధవారం విజయనగరంలోని ప్రెస్ క్లబ్లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ ప్రతినిధులు పలువురు జర్నలిస్టులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని మననం చేసుకుని నివాళులర్పించారు. సత్యనారాయణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్టు, యూనియన్ రాష్ట్ర నాయకులు దిమిలి అచ్యుతరావు సంతాప సభకు సీనియర్ జర్నలిస్టు సత్యనా రాయణ మృతి పట్ల సంతాప సందేశాన్ని పంపించారు. ఆ సంతాప సందేశాన్ని సీనియర్ జర్నలిస్టు పంచాయతీ అప్పారావు సంతాప సభలో చదివి వినిపించారు. యూనియన్ రాష్ట్ర నాయ కులు పి ఎస్ ఎస్ వి ప్రసాద్ (శివ) జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర మహాపాత్రో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పంచాది అప్పారావు, వేదుల సత్యనారాయణ, కె జె శర్మ, సముద్రాల నాగరాజు, వివింకే లక్ష్మణరావు లింగాల నర్సింగరావు భరద్వాజ చక్రవర్తి, బి.శంకరరావు, జె శేషగిరి, వైయస్ పంతులు రాజేష్, ఎం.రవి విజయలక్ష్మి, సునీత రెడ్డి, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వక్తలు సత్యనారాయణ సేవా నిరతిని కొనియాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మృతికి రెండు నిముషాల మౌనం పాటించారు.

# తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి ఆభరణాలను రికవరీ చేసిన చర్ల పోలీసులు

### - వివరాలను వెల్లడించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్







**చర్ల, (రాజధాని వార్తలు):** ది.14.10.2025న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో సుబ్బంపేట గ్రామ శివార్లలో చర్ల పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి పట్టుకోవడం జరిగింది. విచారణ జరుపగా అతని పేరు ముత్య బోయిన ప్రేమ్ చందు అలియాస్ (బన్నీ), తండ్రి: లేటు సతీష్, వయస్సు: 21 సంవత్సరాలు, వృత్తి:వ్యవసాయం నివాసం: శివాలయం వీధి వెంకటాపురం,ములుగు జిల్లా స్వగ్రామం సురవీడు,వెంకటాపురం మండలం అని తేలింది.తన స్నేహితుడి గ్రామమైన చర్ల మండలంలోని గాంధీనగరం నకు వచ్చి మూడు రోజులపాటు అక్కడ వారి ఇంట్లో నివాసం ఉండి చుట్టుప్రక్కల తాళాలు వేసి ఉన్న ఇండ్లను గమనించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన కోడిరెక్కల భాస్కరరావు ఇంటిని గమనించి తేదీ 09.10.2025న అర్ధరాత్రి సమయంలో వారి ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించి ఆ తాళాలు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి 66.414 గ్రాముల బంగారు నగలను మరియు 80 వేల రూపాయల నగదును దొంగిలించడం జరిగింది. భాధితుడి ఫిర్యాదు మేరకు చర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. ఇంటర్మీడియట్ చర్ల నందు పూర్తి చేసి డిగ్రీ చదువుకోవడం కోసం భద్రాచలం మదర్ థెరిసా కాలేజీ నందు చేరడం జరిగింది. నిందితుడు మద్యం మరియు ఇతర చెడు అలవాట్లకు అలవాటు పడి నేరాలు చేయడం ద్వారా డబ్బులను త్వరగా సంపాదించవచ్చని భావించి అందుకు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు.

అనంతరం అతనిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో గట్టిగా విచారించగా గత వారం చర్ల మండలంలోని గాంధీ నగరంలో గల ఇంట్లో తాను దొంగతనం చేశానని ఆ దొంగతనానికి సంబంధించి బంగారు నగలను తన వద్ద ఉంచుకొని నగదు 80000 తన యొక్క అవసరాల నిమిత్తం ఖర్చు చేసుకున్నానని అంగీకరించాడు.ఈ రోజు చర్ల మండలం కొయ్యూరు నందు తన స్నేహితుడిని కలవ డానికి వస్తుండగా అతడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద గల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది. దొంగిలించబడిన పూర్తి బంగారు నగలను (66.414 గ్రాములు, విలువ 7,60,000/–) నిందితుని వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఈ సమావేశంలో చర్ల సీఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దారుణం : ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఉరి వేసుకుని ఆత్మహత్య





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారులోని చిలకపాడు గ్రామంలో బుధవారం రాత్రి హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా సెలూన్ షాప్ నిర్వహిస్తున్న పావులూరి కామరాజు అలియాస్ చంటి (36) తన ఇద్దరు చిన్నారులను విషం తాగించి, అనంతరం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం చంటి భార్య నాగదేవి ఐదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటనపై అప్పటినుంచి కోర్టులో కేసు నడుస్తూ ఉండగా, ఇటీవలే రాజీ కుదిరిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైందో తెలియదు కానీ, బుధవారం రాత్రి అయిదవ తరగతి చదువుతున్న కుమారుడు అభిరామ్ (11), ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్ (8) లకు పురుగుమందు తాగించి, అనంతరం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చంటి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి చంటి ఓ వీడియో రికార్డు చేసినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి. నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భద్రాచలంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన







**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణంలో రహదారి భద్రతను పెంపొందించే లక్ష్యంతో, స్థానిక ట్రాఫిక్ పోలీసులు మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో యువతలో, ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ముఖ్యంగా, ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులు విధిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని హితవు పలికారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, దీనివల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. అలాగే, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి, ప్రమాదాలను నివారించడానికి అమలు చేస్తున్న ట్రాఫిక్ ఆంక్షల గురించి విద్యార్థులకు వివరించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిగ్నల్స్‌ను అనుసరించడం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల సూచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో రహదారి భద్రతా నియమాలను తప్పక పాటిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మార్పు తీసుకు రావచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు. ఎస్ హెచ్‌ఐ. వెంకటేశ్వరరావు. ఏఎస్సై. శంకర్. పిసి. చిన్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐ టి డి ఏలో ఖాళీగా ఉన్న భవనాలను ఆదివాసి గిరిజనులకు వివిధ రంగాలలో శిక్షణ





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** ఐటీడీఏ ప్రాంగణంలోని నిరూపయోగంగా ఉన్న భవనాలు ప్రస్తుతం వినియోగంలో ఉన్న భవనాలలో మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కల్చర్, గిరిజనులకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సంబంధించిన పూర్తి సమాచారం మహిళలకు వివిధ రంగాలలో శిక్షణలు అందించడానికి అనుకూలంగా ఈ భవనాలలో సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నాడు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ఎన్ ఆర్ సి, నాయకపాడు మాస్కులు తయారీ కేంద్రం, పి ఎమ్ ఆర్ సి గదులు, గిరిజన భవనం మరియు భద్రాచలం పట్టణంలోని గిరి బజారును ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్టతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ఖాళీగా ఉన్న భవనాలలో గిరిజనులకు అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు మరియు గిరిజన కల్చర్‌కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు, గిరిజన మహిళలకు ఆ పథకాలకు సంబంధించిన శిక్షణలు అందించే విధంగా ప్రణాళికల రూపొందించాలని అలాగే మలేరియా కార్యాలయంలో ఖాళీగా ఉన్న భవనంలో డ్రగ్స్టోర్‌కు సంబంధించిన ప్రతి మందులు భద్రపరచడానికి ర్యాకులు ఏర్పాటు చేయాలని, పీఎంఆర్సి భవనంలో ఖాళీ గదులలో పౌల్ట్రీ మరియు వ్యవసాయం ఇతర పథకాలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ప్లెక్సీల రూపంలో వేయించి వాటికి సంబంధించిన పూర్తి సమాచారం గిరిజనులకు అర్థమయ్యే విధంగా ముఖ్యంగా మహిళలకు శిక్షణలు అందించాలని, గిరిజన భవనంలో సభలు, సమావేశాలు జరుపుకోవాలని పూర్తిస్థాయిలో సౌకర్యాలు కూలర్లు, సీలింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ఎన్ ఆర్ సిలో గిరిజన మహిళలకు సిరికల్చర్ యూనిట్‌కు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణలు అందించాలని అన్నారు. జిసిసి ద్వారా నడపబడుతున్న గిరి బజార్‌లో అమ్మకాలు జరిపే వస్తువులు మార్కెట్ కంటే తక్కువలో దొరుకుతాయని వస్తువులు మధ్యతరగతి కుటుంబాలు కొనుగోలు చేయడానికి వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు గిరి బజార్లో ఏర్పాటు చేయాలని, గిరిజనుల నుండి సేకరించే అటవీ ఫలాలు మధ్య దళారులు పాలు కాకుండా జిసిసి వారు కొనుగోలు చేయాలని అన్నారు. వినియోగంలో ఉన్నవి మరియు ఖాళీగా ఉన్న భవనాలలో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించే ప్రతిపాదనలు ఈ నెల 31 నాటికి అందజేయాలని నవంబర్ డిసెంబర్ మాసంలో పనులు ప్రారంభించి ముక్కోటి నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చూడాలని ఐటీసీ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఐటీసీ చీఫ్ మేనేజర్ చెంగల్ రావు, ఏ సి ఎం ఓ రమేష్, డిఎంజిసిసి సమ్మయ్య, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు,జేడియం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల్లో విస్తృత తనిఖీలు

### - మద్యం నాణ్యతపై పరీక్షలు - సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేసుకోండి : ఎక్సైజ్ సి.ఐ జె.జనార్ధనరావు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తమ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ మండలాలలో గల 16 మద్యం షాపులలో గత మూడు రోజులుగా విస్తృత తనిఖీలు చేపట్టామని, ఆ దుకాణాలలో గల మద్యం నాణ్యత నిర్ధారణకు నమూనాలు సేకరించి విశాఖపట్నం లో గల కెమికల్ లేబరేటరీకి పంపినట్లు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్దన్‌రావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత అక్టోబర్ నెల నుంచి ఇప్పటి వరకు మద్యం షాపుల నుండి సేకరించిన 106 మద్యం సీసాలు నమూనాలు, 151 బెల్టు కేసుల్లో పట్టు బడిన మద్యం సీసాలలో 151 నమూనాలు రసాయన పరీక్షలకు పంపామన్నారు.ఈ విధంగా పంపిన నమూనాలలో ఇప్పటి వరకు 217 మద్యం నమూనాలు నాణ్యమైన మద్యంగా నిర్ధారణ అయ్యిందన్నారు. ప్రతి నెల ప్రతి మద్యం దుఖాణం నుంచి మద్యం నమూనాలను సేకరించి, మద్యం సీసాలు రసాయన పరీక్షలకు పంపడం జరుగుతుందన్నారు. నాణ్యమైన మద్యం కనుగొనేందుకు వినియోగదారుల కోసం ప్రభుత్వం కొత్తగా ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే మొబైల్ అప్లికేషన్ ను అందుబాటులోనికి తెచ్చిందన్నారు. ఈ అప్లికేషన్ ను మద్యం వినియోగదారులు తమ మొబైల్‌లో ప్లే స్టోర్ ద్వారా ఇనిస్టాల్ చేసుకొని, తమ మొబైల్‌తో మద్యం సీసాపై స్కాన్ చేసి మద్యం సీసా యొక్క పూర్తి వివరాలు మరియు నాణ్యత తెలుసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. మద్యం వినియోగదారులు ఈ మొబైల్ అప్లికేషన్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు ఏ మద్యం షాపులో అయినా మద్యం అమ్మినా, ఏ గ్రామంలోనైనా నాటు సారాయి అనవాళ్లు వుంటే 9440902367 కు ఫోన్ చేసి తమకు పిర్యాదు చేయాలని, పిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లు గొప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్సై నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలను చేపడుతున్నాం : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** జిల్లాలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. చైతన్యం పేరుతో ఈ రోజు నుండి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మాలన కోసం వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చైతన్యం పోస్టర్లను విడుదల చేశారు.ఈ నెల రోజుల పాటు జిల్లా పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాధ్యతగా సహకారం అందించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే ప్రత్యేకంగా ఈ కార్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని గంజాయి హాట్స్పాట్స్‌లో నిత్యం తనిఖీలు చేపట్టడం, ఎవరైనా మత్తు పదార్ధాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. చైతన్యం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబంధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# పేదల భూ సమస్యలను తాసిల్దార్ పరిష్కరించడం లేదు

## - రెవెన్యూ కార్యాలయంలో భూ రికార్డులు తారుమారు

**ఓజిలి, (రాజధాని వార్తలు):** సర్వే చేయమంటే చేయరు, భూములకు హద్దులు చూపించరు, పాసు పుస్తకం కావాలన్నా మ్యూటషన్ చేయాలన్న నెలలుకాలంగా కార్యాలయం చుట్టూ తిరగాల్సి ఉంది. భూ రికార్డులను తారుమారు చేస్తున్నారు నిరుపేదలకు తాసిల్దార్ కార్యాలయంలో ఏ మాత్రం న్యాయం జరగటం లేదని ఎందరో నిరుపేదలు ఎమ్మెల్యే ఎదుట వారి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రజల సమస్యల కోసం" పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ఓజిలి మండల కేంద్రంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వారి సమస్యలను ఎమ్మెల్యేకు సమర్పించారు. ప్రధానంగా సమర్పించిన ఫిర్యాదులలో భూ సంబంధ సమస్యలే అత్యధికంగా ఉన్నాయి. త్రాగునీటి సమస్య, గృహ నిర్మాణం వంటి అవసరాలు తీర్చాలని ఫిర్యాదులు చేశారు. ప్రతి ఒక్కరి విన్నపాన్ని ఎమ్మెల్యే పక్షునంగా పరిశీలించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అర్జీకి సంతృప్తికరమైన న్యాయం చేయాలని ప్రతి అధికారికి సూచించారు. స్వీకరించిన అర్జీలను సత్వర పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. రాజుపాలెం గ్రామానికి చెందిన వజ్జా. రమణమ్మ నాకున్న ప్రభుత్వ భూమి సర్వే చేసి హద్దులు చూపించమని మూడేళ్లుగా తిరుగుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 50 సెంట్లు భూమిని కొలవడానికి వీఆర్వో, తాసిల్దార్ 50 వేల రూపాయలు లంచంగా అడిగారని, ఇవ్వని కారణంతో నా భూమి రికార్డు తారుమారు చేసి బండ్ల బాటగా వన్ బిలో మార్చేశారని ఎమ్మెల్యేకి వివరించారు. ఎస్సీ కులస్తులంటే ఫిర్యాదు స్వీకరించడానికి లోనికి కూడా రానివ్వకుండా వివక్ష చూపుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా





కురుగొండ గ్రామంలో ఎస్టి కులస్తులు భూ సమస్యపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధి, కుటుంబ సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ విజయ నాయుడు, కురుగొండ పిఎసిఎస్ చైర్మన్ దారా అంకయ్య, ఎంపీడీవో నారాయణరెడ్డి, తాసిల్దార్, కార్యదర్శి, వీఆర్వో లు, వెలుగు, ఎన్ఆర్ఇజేసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాలికా విద్యకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. పెద్దాపురం ఎంఆర్ కాలేజ్ ఎదురుగల భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ నేతృత్వంలో నిర్మించిన కళాశాల బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు అన్ని వస తులతో ఈ వసతి గృహ భవనాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినందున ఈ సదుపాయాలను ఉపయోగించుకుని విద్యలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డివో కె శ్రీరమణి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, నాయకులు తూతిక రాజు, రండి సత్యనారాయణ, కొరుపూరి రాజు, నూనె రామారావు చౌదరి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీవల్లి, జనసేన పట్టణ అధ్యక్షులు పొలమర శెట్టి సత్తిబాబు, ఒబిలిశెట్టి గణేష్, కతారి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు విత్తనాల వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు బొలిశెట్టి రామ్ కుమార్, గెద్దం పెదకాపు, కాకినాడ రామారావు, తాళాబత్తుల సాయి, త్సలికి శ్రీనివాసరావు, గోకిన బుజ్జి, బేదంపూడి సత్తిబాబు, నందిక లోవరాజు, కర్రి నారాయణ మూర్తి, మామిడి ఈశ్వరరావుతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

## - ఎన్డీఏ ప్రభుత్వం కృషితోనే గూగుల్ డేటా సెంటర్ రాక - నాడు హైదరాబాద్, నేడు విశాఖ అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం - డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగిన నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గూగుల్ రాకతో రాష్ట్రం స్వర్ణతోముఖాభివృద్ధి చెందుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి సంస్థలను రాష్ట్రానికి తీసుకు వస్తూ అభివృద్ధి వికేంద్రీకరణను చేతల్లో చూపిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముం దుకు తీసుకెళ్తున్నారన్నారు. విశాఖపట్నం కేంద్రంగా 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యువనేత మంత్రి నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి తీసుకువచ్చిన సీఎం చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటాయని, సాంకేతికంగా దేశంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలుస్తుందన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీగా విశాఖ వైపు చూసేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ చూపారన్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతోందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయన్నారు. ఈ డేటా సెంటర్ అంతర్జాతీయ నెట్వర్క్ కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుంది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు. యువతకు ఉపాధి కల్పించే సంకల్పంతో మంత్రి శ్రీ నారా లోకేష్ 12 నెలల పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి రెండు లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేయడం ఆయనకే సాధ్యమైంది అన్నారు, దేశంలోనే 15 మిలియన్ డాలర్ల ఎఫ్ డి ఐను సాధించడం ఇదే ప్రథమం అన్నారు. ప్రపంచ దేశాలలో అమెరికా తర్వాత అతిపెద్ద గూగుల్ క్లౌడ్ సమస్త విశాఖలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. దేశం మొత్తం గర్వించే సమస్త రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ ప్రైవుడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan